విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, డిసెంబరు 2025

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహ ప్రారంభానికి ఆహ్వానం

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని మంత్రి నివాసంలో ఈ నెల 13వ తేదీన నంద్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి కూడలిలో జరగనున్న భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి కాంస్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు హాజరుకావాలని మంత్రి సతీమణి బీసీ ఇందిరా రెడ్డిని బనగానపల్లె నియోజకవర్గ బీజేపీ నాయకులు ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు బచ్చు శరత్ చంద్ర, బిజెపి పట్టణ మండల అధ్యక్షులు యాదగిరి, హరికృష్ణ గౌడ్, శివరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీల డిమాండ్ల సాధనలో సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర - వెలుగోడు : బీసీ డిమాండ్ల సాధనలో ఏ పార్టీ, ఏ కుల సంఘము పోరాటం చేసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘము జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వర రావు ఆదేశాను సారం మద్దతు ఉంటుందని ఆ సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్ అన్నారు. విజయవాడ లోని లెమన్ ట్రీ ప్రజెన్స్ హెూటల్‌లో గురువారం బీసీవై పార్టీ ఆధ్వర్యంలో బీసీ మహా సదస్సు రామచంద్ర యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ బీ సీ లకు కులగణన చేసి 44శాతం రిజర్వేషన్ కల్పించి 9వ షెడ్యూల్‌లో చేర్చి రాజ్యాంగ సవరణ చేయాలని, అమరావతిలో బీసీ భవన్ కొరకు 1000ఎకరాలు కేటం యించాలని, బీసీలకు రక్షణ చట్టం చేయాలని, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభ తీర్మానం చేసింది. అన్ని పార్టీల, కుల సంఘాల, ప్రతినిధులు పాల్గొన్నారు.

రజకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోతా..

విశాలాంధ్ర - బనగానపల్లె: రజకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి అన్నారు. పట్టణంలోని ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో రజక సోదరుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూ రజక హక్కుల పరిరక్షణకు,రజకుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించిన డీఈ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: మండల పరిధిలోని కరివేన గ్రామంలో రైతులు హైవే రోడ్డుపై రాస్తారోకో చేసిన విషయంపై విద్యుత్ అధికారి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రామ సుబ్రహ్మణ్యం స్పందించారు. వెంటనే కరివేన గ్రామ శివారులోని విద్యుత్ కేంద్రానికి లైన్మెన్ పుల్లయ్య, జూనియర్ లైన్మెన్ నరేష్, నవీన్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజులను కరివెన విజిలెన్స్‌కి డిప్యూటేషన్‌గా నియమించడం జరిగిందన్నారు. అంతేకాకుండా కరివేన రైతుల సమస్యలను త్వరితన పరిష్కరించాలని వారికి ఆదేశాలు జారీ చేశారు.

ఎక్సైజ్ సీఐ మృతిపై విచారం వ్యక్తం చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: కోవెలకుంట్ల ఎక్సేంజ్ సీఐ మృతిపై విచారణ వ్యక్తం చేస్తూ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. కోవెలకుంట్ల ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న తకీబాష (61) మృతి చెందడం విషాదకర సంఘటన అన్నారు. విధుల నిర్వహణలో ఆఫీసులో ప్రమాదవశాత్తూ గాయపడిన తకీబాష ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం దురదృష్ట కరమని, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఈనెల 12వ తేదీన రానున్నారు. స్థానిక కార్యాలయంలో నేటి ఉదయం 9:30 గంటలకు హాజరు కానున్నారు. చాగలమర్రి పట్టణం, మండల ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపీడీఓ తాహీర్‌హుసేన్ లు కోరారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - పాములపాడు : హైవేపై జరిగే రోడ్డు ప్రమాదాల నివారణకు చెర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో సీసీ కెమెరాలు ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన కల్పించాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పోలీసు సిబ్బందికి సూచించారు. గురువారం పాములపాడు లోని పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఆకస్మితంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు మరియు స్టేషన్ లోని రిషప్షన్ రూమ్,స్టోర్ రూమ్,లాకప్ గదులు,రికార్డు రూమ్ మొదలగునవి పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాకోవాలని ఆదేశించారు. అనంతరం పలు రికార్డులు,పెండింగ్ కేసుల వివరాలపై ఆరాతీశారు. అనంతరం పోలీసులకు సూచన లిస్టు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికతో విని చట్టపరిదిలో వాటిని పరిష్కరించాలని, అత్యవసర సంఘటనలపై త్వరితగతిన స్పందించి బాదితులకు న్యాయం చేసి ప్రజలలో పోలీసు ప్రతిష్ట పెంచేలా విధులు నిర్వర్తించాలని, పోలీసు స్టేషన్ పరిదిలోనిగ్రామాలలో ప్రజా సంబంధాలు మెరుగుపరుచుకొనుట మరియు ఎలాంటి అల్లర్లు, గొడవలు జరుగకుండా ప్రత్యేక శ్రేద్ధ ఉంచడంతో పాటు వారి సమస్యలు తెలుసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. నేర నియంత్రణలో కెమెరాల ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన సివిల్ జడ్జి కోర్టు (జూనియర్ డివిజన్) : నంద్యాల

EPNO 123/2025 in OS No. 684/2022

షేక్ మహబుబ్ బాషా - DHR

V/s

పుదుచ్చెరి మనోహర్, S/o అలెగ్జాండర్ - JDR
వయసు 65 సం॥లు, క్రిస్టియన్, బిజినెస్.
H.NO.5-66/3B, సంతపేట, కోవెలకుంట్ల గ్రామం, కోవెలకుంట్ల మండలం, నంద్యాల జిల్లా.

JDR Notice

పై కనబరచిన డిక్రీ హెూల్డర్ తాను డిక్రీ పొందినందుకు అమలు నిమిత్తం ఆర్డర్ 21 రూల్ 34 CPC క్రింద పైనంబర్ కేసు దాఖలా చేసి ఉన్నందున సదరు EPలో నీ యొక్క హాజరు నిమిత్తం 26.12.2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైకోర్టులో నీవు స్వయంగా గాని, నీ వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపవలెను. లేనియెడల నీ పరోక్షముగా విచారించి, తీర్మానించ బడుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 26.12.2025

ఇట్లు
వి.బాలు నాయక్
అడ్వకేట్, నంద్యాల
సెల్ నెంబరు : 9985963002

న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : తాళ్లపల్లి కుటుంబ సభ్యులకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ రాజకుమారి మున్సిపల్ కమిషనర్, అర్బన్ తహసీల్దార్, కుడా అధికారి, సబ్ రిజిష్ట్రర్లతో కూడిన ఫోర్ మెన్ కమిటీని ఏర్పాటు చేశారు. అధికారులు నియమించిన కమిటీకి తాళ్లపల్లె వీరయ్య కుటుంబీకులు భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, విజయలక్ష్మీ , స్వర్ణలత, శశికళ, అనుష, ఉషారాణి, సుభాషినిలు కమిటీ ఎదుట హాజరయ్యారు. తాళ్లపల్లి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలు అండగా ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తెలిపారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయం వద్ద తాళ్లపల్లి వీరయ్య కుటుంబం కమిటీతో జరిగిన నిర్ణయాలను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా సమితి సభ్యుడు మురళీధర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, ధనంజయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎరిసామి, ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ బిల్డర్ పబ్బతి వేణు బాల్కొండ హాల్ వద్ద జరుగుతున్న నిర్మాణంలో ఫోర్జరీ సంతకాలతో తాళ్లపల్లె వీరయ్యకు చెందిన ఆస్తులను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని వీరయ్య కుటుంబానికి అన్యాయం చేయడంతో పాటు ఆ స్థలంలో ఐదంతస్తుల భవనం నిర్మించి ప్రజలను మోసగిస్తున్నాడనే ఆధారాలను ప్రభుత్వ యంత్రాంగానికి చూపించడం జరిగిందని, స్పందించిన జిల్లా కలెక్టర్ ఫోర్ మెన్ కమిటీని ఏర్పాటు చేసి తాళ్లపల్లి వీరయ్య కుటుంబీకులతో విచారణ చేయడం జరిగిందని, ఇప్పటికైనా అధికారులు తాళ్లపల్లి వీరయ్య కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని రంగనాయుడు కోరారు.

అధికారుల నిర్లక్ష్యం... రైతులకు శాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని గొట్లూరు గ్రామ సమీపంలో కేసి పంట కాలువల్లో నీరు అధికంగా వచ్చి పొంగి పొర్లడంతో శనగ పంటలు నీట మునిగాయి. కడప జిల్లా జంగాలపల్లె, గొట్లూరు గ్రామాల సమీపంలో కేసీ ప్రధాన కాలువ వెలుతుంది. అక్కడి నుంచి దిగువన ఉప కాలువలు, పంట కాలువలకు నీరు వస్తుంది. కేసి ప్రధాన కాలువ 18వ బ్లాకు వద్ద నీరు అధికంగా విడుదల కావడంతో కేసీ పంట ఉపకాలువలు 57,58 టీసీల నుంచి నీరు అధికంగా దిగువకు ఒక్కసారిగా వచ్చింది. దీంతో మండలంలోని గొట్లూరు గ్రామ సమీపంలో కేసి పంట కాలువలు పొంగిప్రవహించింది. పొంగి ప్రవహించడంతో పాటు రెండు చోట్ల కేసి పంటకాలువకు గండి పండింది. దీంతో గొట్లూరు గ్రామ పరిధిలోని దాదాపు 150 ఎకరాల్లో శనగ పంట నీట మునిగింది. దాదాపు నెల రోజుల శనగ పంట నీట మునగడంతో ఎందుకూ పనికి రాకుండా పోయిందని రైతులు వాపోయారు. గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి 8ఎకరాలు, జమాల్‌రెడ్డి 5 ఎకరాలు, శివారెడ్డి 5ఎకరాలు, ఆశోక్ 5 ఎకరాలు, వెంక టేశ్వర రెడ్డి 4 ఎకరాలు, రోసి రెడ్డి 3ఎకరాలు, సుధాకర్ రెడ్డిక్ ఎకరాలతో పాటు మరి కొందరు రైతులకు చెందిన 150 ఎకరాలు పూర్తిగా నీట మునిగింది. ఎకరానికి ఇప్ప టికి రూ.20వేల మేర పెట్టుబడి పెట్టామని పంటంతా ఎందుకూ పనికిరాకుండా పోయిందని రైతులు వాపోయారు అధికారులు నిర్లక్ష్యం వల్లే ఏటా ఇలాగే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి అసంపూర్తిగా ఎక్కడికక్కడ నిలిచిపోయిన పంట కాలువలను అనుసంధానం చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎవ్వరికి భయపడం

విశాలాంధ్ర -డోన్ : తాము ఎవ్వరికి బయపడమని, తమ ఉద్యోగం తాము చేస్తామని డోన్ ఎక్సైజ్ సీఐ వరలక్ష్మి అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఎస్ఐ సోమశేఖర్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బేతంచెర్ల మండలం హెచ్ కొట్టాలలో నాలుగు బెల్ట్ షాపులపై దాడులు నర్వహించామన్నారు. ఒక నాయకుడు వదిలి పెట్టాలని కోరడంతో కేసులు నమోదు చేశామని, దీంతో ఆ నాయకుడు తమపై లేనిపోనీ ఆరోపణలు చేస్తున్నాడన్నారు. తమకు లక్షల రూపాయలు ఇచ్చానని చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం డిడి రూపంలో వైన్ షాపుకు చెల్లించారాని, అయితే తమకు ఇచ్చారనడంలో నిజం లేదన్నారు. అనవసరంగా తమపై భురద జల్లితే ఊరుకోమని, ఆయనకు నోటీసులు ఇస్తామన్నారు. నియోజకవర్గంలో తరచు బెల్ట్ షాపులపై దాడులు నిర్వాహస్తూ పట్టుబడ్డ వారిపై కేసులు పెట్టామన్నారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు నడుస్తుంటే తమకు సమాచారం ఎస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

రోగులకు నాణ్యమైన సేవలు అందించండి

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్యులు అందు బాటులో ఉండి నాణ్యమైన సేవలను అందించాలని ఆసుపత్రి అభివృద్ధి మండలి చైర్మన్, ఎంపిపి రామిశెట్టి వీరభద్రుడు కోరారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డీడీఓ, జిల్లా సంచార చికిత్సల నోడల్ అధికారి జగదీష్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆసుపత్రి అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణంలో పారిశుధ్య చర్యలు, స్టేషనరీ కొనుగోలు చేయడంపై చర్చించి తీర్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్యశాలలో మందుల కొరత లేదన్నారు. అలాగే మండలంలో 9 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు మంజూరు అయ్యాయని వాటికి ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని తహసీల్దారు విజయ్ కుమార్‌ను కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాహీర్‌హుసేన్,వైద్యులు ఇమ్రాన్, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే ఆర్థిక క్రమశిక్షణ అలవర్చుకోవాలి

విశాలాంధ్ర - బనగానపల్లె రూరల్: విద్యార్థులు చిన్నతనం నుండి పొదుపును అలవాటు చేసుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్‌డిఓ నవీన్ కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్లో, రవ్వలకొండ నందు రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత కేంద్రం (అప్ లిఫ్ట్) ఆధ్వర్యంలో విద్యార్థులకు పొదుపు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆర్థిక క్రమశిక్షణ పాటించలన్నారు .జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులందరూ కూడా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా వ్యక్తులు మీకు కాల్ చేసి మీ వ్యక్తిగత వివరాలు అడిగిన, ఓటీపీ, పిన్, సివివి లాంటివి చెప్పకూడదన్నారు. విద్యా రుణాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ రామలక్ష్మి, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కోఆర్డినేటర్ నబి రసూల్, గురు శేఖర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాలాంజనేయులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మండల ప్రజల సమస్యలు తీర్చే బాధ్యత మాదే

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల ప్రజల సమస్యలు తీర్చే బాధ్యత మాదేనని తహశీల్దార్ ప్రసాద్ బాబు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చే అర్జీల రూపంలో ఇచ్చే సమస్యలను తీర్చే బాధ్యత మాదే అన్నారు. ప్రజలు ఎలాంటి వ్యాయా ప్రయాసలకు ఓర్చుకోకుండా మండలంలోని అధికారులకు నేరుగా అందజేసి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : గర్భవతులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని సిడిపిఓ తేజేశ్వరి అన్నారు. ఆళ్లగడ్డ మండలంలోని ఓబులంపల్లి గ్రామంలో మూడవ అంగన్వాడి కేంద్రం నందు ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ గర్భవతికి పుట్టిన మొదటి బిడ్డ ఆడపిల్ల కాని, మగ పిల్లవాడు ఈ పథకం కింద రూ.5000 అందించబడతా యన్నారు. రెండో బిడ్డ కేవలం ఆడపిల్ల అయితేనే అర్హులన్నారు. మన ఆరోగ్యం పట్ల మనమే శ్రద్ధ వహించాలని మన ఆరోగ్యం బాగుంటే మన కుటుంబం బాగుంటుందని, తద్వారా ఆర్థిక సమస్యలు తీరుతాయని సీడీపీఓ తేజేశ్వరి అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, అంగ న్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒత్తిడితో ఉత్తమ ఫలితాలు సాధించలేం



విశాలాంధ్ర బ్యూరో - శిరివెళ్ల : పదో తరగతి 100 రోజుల ప్రణాళిక ఒత్తిడితో కూడుకొని ఉన్న దని, సెలవు దినాల్లో పని చేయడం వల్ల ప్రతికూల ప్రభావం ఉంటుందని, కావున యాక్షన్ ప్లాన్‌లో సెలవులు మినహాయించాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలశాఖ నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.శివశంకర్, జిల్లా అధ్యక్షులు ఎస్.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అజాంబేగ్ లు ప్రారంభించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు పి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శివశంకర్, చంద్రశేఖర్ మాట్లాడుతూ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఆర్థిక బకాయిలు చెల్లించాలని, అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించాలని, పిఆర్సి కమిటీ వేసి మధ్యంతర భృతి చెల్లించాలని, సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని తదితర అంశాలపై ప్రభుత్వం వెంటనే రోడ్డు మ్యాపు ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా మాజీ అధ్యక్షులు మౌలాలి, శ్రీనివాసులు, జిల్లా ఆర్థిక కార్యదర్శి నూరుల్లా, రాష్ట్ర వెబ్సైటు కన్వీనర్ నాగేంద్ర కుమార్, జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ ఎస్ అమీర్ తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలో ఈ నెల 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంచార చికిత్సల నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి కోరారు. పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా డే సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5 ఏళ్లలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ నెల 21 న 32 పోలియో కేంద్రాలలో పోరియో చుక్కలు వేయడం జరుగుతుందని, మిగిలిన వారికి 22, 23 తేదీలలో ఇండ్ల వద్దకు చుక్కలు వేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి, సూపర్‌వైజర్ రామలింగారెడ్డి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో దామగట్ల

విశాలాంధ్ర - నందికొట్కూరు : గ్రామ సర్పంచ్ మాధవరం సుశీలమ్మ ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి బాటలో ముందుకు పోవడం జరుగు తుందని గ్రామ టిడిపి నాయకులు మాధవరం రత్నం అన్నారు. గురు వారం సర్పంచ్ ఆధ్వర్యంలోదామగట్ల గ్రామం ఊర్లో నుంచి అంచేవరకు రోడ్డుకి ఇరువైపులా కంపనీ తొలగించి రోడ్డుపై ఉన్న గుంతలను నేషనల్ హైవే వారి సహకారంతో గుంతలు పూడ్చి రోడ్డు వేయడం జరిగిందన్నారు. వర్షాకాల సమయంలో గ్రామానికి కరెంటు సరఫరా, వాహనాల రాకపోకలకు కంపచెట్లు ఇబ్బందికరంగా ఉండే వాటిని సర్పంచ్ తొలగించి గుంతలు పూడ్చిరోడ్డు వేయడం జరిగిం దని, దీనిపట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే జయ సూర్య సహకారంతో మరింత గ్రామ అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

దర్గాలో ఫాతేహాలు సమర్పించిన బీసీ రామనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలోని హజరత్ సయ్యద్ సిద్దీఖి జలాల్ రహమతుల్లా ఆలైహి, హజరత్ సయ్యద్ బదియుద్దీన్ షా ఖాద్రి రహమతుల్లా ఆలైహి, లిహజరత్ సయ్యద్ మీర్ హాషం అలి ఉర్సు దెహలివాలె సాహెబ్‌లి దర్గాల నందు జరుగుతున్న గంధం మహెూత్సవానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు బీసీ రామనాథ్ రెడ్డి దర్గాలను సందర్శించి ఫతేహాలు సమర్పించారు. అనంతరం కీ.శే.బీసీ గుర్రెడ్డి తోటలో గుర్రెడ్డి కుమారులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించడము జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఇటిక్యాల రోడ్డులో ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం నిర్వహిస్తున్న దివ్యాంగుల సభను జయప్రదం చేయాలని దివ్యాంగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు అందనం దేవరాజు కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సమస్యల పరిష్కారానికి సభ సరైన వేదికనని తెలిపారు. 85శాతం వికలాంగత్వంతో మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15వేలు పింఛన్ ఇవ్వాలని, డీలర్ షిప్ల కేటాయింపులు, రూ.5 లక్షల ఉచిత రుణాలు, మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని కేటాయించి డబుల్ బెడ్ రూమ్ కట్టి ఇవ్వాలని తదితర సమస్యలపై సభలో చర్చిస్తామని తెలిపారు. ముఖ్య అతిథులుగా సీఐ రమేష్ బాబు, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దస్తగిరి బాబు తదితరులు పాల్గొన్నారు. దివ్యాంగులందరూ సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగులజేఏసీ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, ప్రచార కార్యదర్శి శ్రీనివాసులు, నగేష్, కృష్ణమోహన్,మద్దిలేటి,సూర్యుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గత నెల 7న జరిగిన ఎస్‌జీఎఫ్ సాఫ్ట్బాల్ క్రీడా ఎంపిక పోటీలలో అండర్ 17 బాలికల విభాగంలో గురు రాజా పాఠశాలకు చెందిన హరిణి, విజయ్ సాయిలు జిల్లా స్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరచినట్లు పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 2వ తేదీ నుంచి 4వరకు వెస్ట్ గోదావరి జిల్లా వీరవాసరం మండల జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 12 నుంచి 14 వరకు జరగబోయే 69వ రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలలో ఉమ్మడి జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు డైరెక్టర్ షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు పుల్లయ్య పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుని కలిసిన శ్రీశైలం ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: వెలగపూడిలోని సచివాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి కలిశారు. నియోజకవర్గంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. శ్రీశైలం, మహానంది దేవస్థానాల అభివృద్ధి, సాగునీటి పథకాలకు నిధుల మంజూరుతో పాటు నియోజకవర్గంలో 100శాతం అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి కుళాయి సౌకర్యం కల్పించేందుకు కృషి చేయాలని వినతి పత్రం సమర్పించారు. స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధికి మరింత తోడ్పాటును అందిస్తానని, పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేసి త్వరిత గతిన పూర్తి చేసేందుకు హామీ ఇచ్చారు.

హెవీ లైసెన్స్ కలిగినోళ్లు అన్నింటిని నడపకూడదు

విశాలాంధ్ర - పగిద్యాల : మండల పరిధిలోని ఎస్ఆర్బిసి కాలనీ వద్ద గల ఆర్టీవో కార్యాలయం నందు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ హెవీ లైసెన్స్ ఉన్నవారు ఇతర అన్ని వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అన్నారు. జెసిబి, ఎక్స్ లెటర్స్ మరియు క్రేన్ వంటి వాహనాలకు హెవీ లైసెన్స్ ఉన్నవారు నడపకూడదని ఈ వాహనాలు నడపాలంటే ప్రత్యేక లైసెన్సులు తీసుకోవలసి ఉందన్నారు. ఈ విషయం తెలియక కొంతమంది డ్రైవర్లు అవగాహన లేక ఇతర వాహనాలను కూడా హెవీ లైసెన్స్ ఉంటే చాలు అనే ఉద్దేశంతో నడుపుతున్నారని, అది చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

స్క్రబ్ టైపస్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - పగిద్యాల: బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో పొదుపు సంఘాల మహిళలతో వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొలాలకు పనులకు వెళ్లే మహిళలు, పురుషులు తప్పనిసరిగా కాళ్లు మరియు చేతులను పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని, పొలం నుంచి ఇంటికి వచ్చిన తర్వాత తప్పనిసరిగా స్నానం చేయాలని సూచించారు. ఈ వ్యాధి అంత ప్రమాదకరమైనది కాకపోయినప్పటికి త్వరితంగా గుర్తించి, తగిన చికిత్స తీసుకుంటే ప్రమాదం నుంచి బయటపడవచ్చని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలుగా తీవ్ర జ్వరం, కీళ్ల నొప్పులు, శరీరంపై దద్దుర్లు ఉంటాయని, ఈ లక్షణాలు కనుగొన్న వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి తగిన చికిత్స పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైర్లూటి వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ సూపర్వైజర్ రవణమ్మ ఎంఎల్‌హెచ్ పి.రజిత, ఆరోగ్య కార్యకర్తలు మహేశ్వరి, బయ్యమ్మ, ఆశా కార్యకర్తలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోనే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: ప్రజలు వారి సమస్యలను పరిష్కారం కొరకు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళవలసిన అవసరం లేదని ప్రతి సోమవారం స్థానికంగా ఉన్న మండల స్థాయి తాసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు అందరూ అందుబాటులో ఉంటారని తహసీల్దార్ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అధికారులు ప్రజల సమస్యల నుండి వచ్చే అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి వ్యయ ప్రయాసలకు గురికాకుండా, వారి సమస్యలను అర్జీల రూపంలో మండల తహసీల్దార్ కార్యాలయానికి నేరుగా వచ్చి అధికారులకు విన్నవించుకోవచ్చున్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్జీలను సమర్పించేందుకు ఇతర మార్గాలు ఉన్నాయని, కాల్ సెంటర్ 1100కు కాల్ సెంటర్‌కు ఫోన్ చేసి ప్రజలు వారి సమస్యలను తెలియజేయడం ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకోవచ్చని ఆయన సూచించారు. దగ్గరలో ఉన్న సచివాలయంలోను దరఖాస్తు చేయవచ్చన్నారు. సిటిజెన్ లాగిన్ గ్రామ వార్డు సచివాలయం ద్వారా ప్రజల వారి సమస్యలను నమోదు చేయవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయం

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా: మండలంలోని తరిగొప్పుల గ్రామంలో బుధవారం రాత్రి యేసు కృపా మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో పాస్టర్ జాన్ కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ క్యాండిలేట్ సర్వీస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నంద్యాల యేసు కృపా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బ్రదర్ అందనం సుధాకర్ కుమారుడు దైవజనులు బ్రదర్ శాంత శాంతవర్ధన్ సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలలో పశువుల పాకలో క్రీస్తు జననం క్రీస్తు ప్రకటించిన నక్షత్రం గురించి వర్తమానం ప్రాధాన్యతను గూర్చి క్రైస్తవ భక్తులకు బోధించారు. ఈ సందర్భంగా దైవజనులు బ్రదర్ శాంత వర్ధన్ దైవ సందేశం అందిస్తూ సకల మానవ పాప పరిహారతం క్రీస్తు మానవునిగా అవతరించాలని ఆయన చెప్పారు. ఆ నక్షత్రంను పోలిన వారై అనేకులను క్రీస్తు మార్గం వైపు నడిపించే వారిగా ఉండాలని క్రైస్తవులకు బోధించారు. ఏసుక్రీస్తు మానవాళికి చేసిన మేలును గూర్చి వివరించారు. ప్రతి ఒక్కరూ భగవంతుడిపై విశ్వాసం దయ కర్ణ గుణం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులందరికీ క్యాండిల్స్‌ను అందజేసి జ్యోతిని వెలిగించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 12, డిసెంబరు 2025

టీబీ డ్యాం నుండి 30 రోజులు నీరు వదలాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో తాగునీటి అవసరాల కోసం టీబీ డ్యాం నుండి ఏప్రిల్‌లో 15 రోజులు కాకుండా 30 రోజులు నీరు వదలాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి టీబీ డ్యాం ఎస్ఈకి సూచించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో తుంగభద్ర డ్యాం నుండి నీటి విడుదల, వినియోగం తదితర అంశాలపై టీబీ డ్యాం ఎస్ఈ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, హెచ్ఎన్ఎస్ఎస్ఎస్ఈలు తదితర అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తుంగభద్ర డ్యాం నుండి నీటి విడుదలపై అధికారులతో చర్చించారు. జనవరి 10 వ తేదీ వరకు తాగునీటికి, పంటలకు వదలడం జరుగుతుందని, తదుపరి ఏప్రిల్ లో తాగునీటి అవసరాలకు 15 రోజులు వదిలేందుకు బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు ఎస్ఈ నారాయణ నాయక్ కలెక్టర్‌కు వివరించారు. ఏప్రిల్‌లో 15 రోజులే వదిలితే తాగునీటికి ఇబ్బంది ఎదురయ్యే అవకాశం ఉందని, తుంగభద్ర డ్యామ్ నుండి ఎమ్మిగనూరు దగ్గర ఉన్న గుడేకల్లు చేరుకోవటానికి 15 రోజులు పడుతుందని, అందువల్ల 30 రోజులు నీటిని వదలాలని, ఈ అంశంపై స్పెషల్ సిఎస్‌తో మాట్లాడి 30 రోజులు నీరు వదలాలని కోరతామని కలెక్టర్ తెలిపారు. టీబీ బోర్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి 30 రోజులు నీటిని విడుదల చేసేలా నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ ఎస్ ఈ కి తెలియచేశారు. ఈ అంశంపై ఇరిగేషన్ ఎస్ ఈ కూడా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు ఆలస్యమైన పక్షంలో, అవసరాన్ని బట్టి జూలై నెలలో కూడా మరొకసారి నీరు వదిలేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టీబీ డ్యాం ఎస్ఈకి సూచించారు. నీటిని పొదుపుగా వాడే విధంగా ఆదేశాలు జారీ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, తుంగభద్ర బోర్డు ఎస్ ఈ నారాయణ నాయక్, కర్నూలు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, డిపిఓ భాస్కర్, మున్సిపల్ డెప్యూటీ ఇంజనీర్లు, ఆదోని, గూడూరు, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

నకిలీ మొక్కజొన్న సీడ్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండలంలో నకిలీ కావేరి మొక్కజొన్న సీడ్‌తో మోసపోయిన రైతులను ఆదుకుని తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్న, జిల్లా సమితి సభ్యులు మద్దిలేటి, మండల కార్యదర్శి శ్రీరాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతుల పొలాలను సీపీఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. కావేరి నకిలీ సీడ్ కంపెనీ వారు అమాయకుల రైతులను ఆసరుగా చేసుకుని అధిక దిగుబడి పేరుతో నకిలీ మొక్కజొన్న విత్తనాలను రైతులుకు అంట కదుతున్నారని, అందుకు గోనెగండ్లలోని బెల్లం ఉరుకుందు, కడవల రమేష్, కడపల నరసింహులు, బోయరంగస్వామి, బోయ వీరేష్ అనే కౌలు రైతులు కావేరి నకిలీ సీడ్‌ను ఎమ్మిగనూరులో ఉన్న నబీసా షాప్ ద్వారా 16 ఎకరాలకు తీసుకోవడం జరిగిందన్నారు. పొలాల్లో వేసిన తర్వాత మొక్కజొన్న పైరు పెరగకుండా మోకల్ ఎత్తు లోనే పెరుగుదల ఆగిపోవడంతో రైతుల మోసపోయామని తెలిసి ఆ రైతులు గగ్గోలుపెడుతున్నారని తెలిపారు. రైతులను మోసం చేసి అంటగట్టిన కావేరి నకిలీ మొక్కజొన్న విత్తనాల విక్రయిదు నబీసాపై కేసు నమోదు చేసి, నష్టపోయిన రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు మేల్కొని అమాయక రైతులకు ఆసరాగా చేసుకొని ఇలాంటి నకిలీ కంపెనీల విత్తనాలను అంటగడుతున్న వ్యక్తులపై, నకిలీ విత్తనాల కంపెనీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మాలిక్, శివ రామాంజిని, నరసన్న, లింగన్న, సుధాకర్, సత్యనారాయణ, ఓబులన్న పాల్గొన్నారు.

ప్రతి శుక్రవారం డయల్ యువర్ డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: జిల్లాలోని డయల్ యువర్ డిఎంహెచ్వో ప్రోగ్రామ్‌ను ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్వో ఎల్ భాస్కర్ తెలిపారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు ప్రజలకు అందని వారు ఈ నంబరుకు 9849902409 ఫోన్ చేసి వారి సమస్యలను జిల్లా, వైద్య ఆరోగ్య శాఖాదికారికి తెలిపారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు అందురు ప్రజలకు అందుబాటులో ఉండి సానుకూల బావనతో ప్రజలకు వైద్యసేవలు అందించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అన్నారు.

వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకి, బోయ కమ్యూనిటీని కేంద్ర ఎస్టీ జాబితాలో చేర్చాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో భాగంగా జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. వాల్మీకి, బోయ కమ్యూనిటీ వారు అనేక దశాబ్దాలుగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడినప్పటికీ, కేంద్ర షెడ్యూల్డ్ తెగల ఎస్టీ జాబితా వెలుపలనే ఉన్నారని, కొన్ని ప్రాంతాలలో ఎస్సీ, మరికొన్నింటిలో ఓబీసీ, పరిమిత సంఖ్యలో ఏజెన్సీ ప్రాంతాలలో మాత్రమే వర్గీకరించబదితున్నారని, దీంతో ఏకరీతి గుర్తింపు లేకపోవడం వల్ల సమాజం గౌరవప్రదమైన ఉనికిని ఈ కమ్యూనిటీ కోల్పోయిందన్నారు. 1961లోనే భారతదేశ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేశారని, 2017లో సత్యపాల్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌తో సహా నిపుణుల కమిటీల నివేదికల ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించి, వాల్మీకి, బోయ సమాజాన్ని కేంద్ర ఎస్టీ జాబితాలో చేర్చాలని భారత ప్రభుత్వాన్ని కోరాయన్నారు.

జిల్లా కోసం ఆలూరులో జేఏసీ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర -ఆలూరు: మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో గురువారం జేఏసీ ఆధ్వర్యంలో టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు భూపేష్, కత్తి రామాంజనేయులు మాట్లాడుతూ, ఆదోని జిల్లాగా ఈ కూటమి ప్రభుత్వం ప్రకటించేంతవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. శుక్రవారం నుంచి రిలే నిరాహార దీక్ష ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రకటించ్చేంతవరకు ఈ దీక్షను వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కరు, రామ్ భీం నాయుడు, కురువల్లి శివన్న, వరుణ్, నగరడోణ కిష్టప్ప, అశోక్ యాదవ్ తదితర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వుల జారీ

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు : నగరంలోని నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో షరీన్ నగర్ నందు నివాసముండే కిరాయి హంతకుడు షీట్ నెం. 1 అయిన వడ్డే రామాంజనేయులు, సస్పెక్ట్ షీటర్ 216 అయిన పఠాన్ ఇమ్రాన్ ఖాన్ అనే ఈ ఇద్దరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అలవాటు పడిన వీరి ఇద్దరిపై కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్‌పాటిల్ గురువారం జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. కర్నూలు ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు వడ్డే రామాంజినేయులుపై జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో 17కు పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయి. అందులో హత్యలు, దోపిడీలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల మీద దాడులు, జులుం కేసులు, హత్యాయత్నం కేసులు ఇలా పలు రకాల కేసులు నమోదయి ఉన్నాయి. అదే విధంగా మరొక వ్యక్తి అయిన పఠాన్ ఇమ్రాన్ ఖాన్ మీద సుమారు 19 క్రిమినల్ కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. పలుమార్లు వీరి పై తెలిపిన కేసుల్లో రిమాండ్కు వెళ్లినా కూడా వారిలో ఎటువంటి మార్పు రాకపోవడం, 2022లో వీరిద్దరూ పీడీ యాక్ట్ నిర్భంద ఉత్తర్వుల కింద కడప సెంట్రల్ జైల్లో ఖైదు చేయబడినప్పటికీ వీరి ప్రవర్తనలో మార్పు రాకపోగా, తదుపరి కూడా రకరకాల కేసులలో పాల్గొంటున్నారని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతిపాదనలతో వారి ఇద్దరి క్రిమినల్ రికార్డులను నిశితంగా పరిశీలించిన మీదట జిల్లా కలెక్టర్ ఇరువురిపై జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

మైనారిటీ సెల్ కార్యదర్శి మాతృమూర్తి మృతి

విశాలాంధ్ర - ఓర్వకల్లు: టీడీపీ పాణ్యం మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ సర్కార్ హుస్సేన్ మాతృమూర్తి షేక్ శాలుబీ అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ విషయాన్ని పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ఓదార్చి, వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం టీడీపీ మహిళా కార్యకర్త షేక్ మగ్బుల్ బి వారి స్వగృహంలో యెగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం బిసి సెల్ ఉపాధ్యక్షులు శ్రీ తలారి విజేయుడు, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ ఖజామియ్య, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ షంషుద్దీన్ పట్టేల మెహన్, కరీంఖాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లెదర్ సొసైటీ షేర్ హెూల్డర్స్‌కి సంఘీభావం తెలిపిన వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : పట్టణంలోని లెదర్ సొసైటీ షేర్ హోల్డర్స్ వారు రిలే నిరాహార దీక్షలు స్థానిక సోమప్ప సర్కిల్లో 9 రోజులుగా కొనసాగుతున్నాయి. లెదర్ సొసైటీ షేర్ హెూల్డర్స్‌కి వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ వైసీపీ నాయకులు వై.రుద్ర గౌడ్ సంఘీభావం తెలిపి మద్దతు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు న్యాయం జరిగేంతవరకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఎమ్మిగనూరులో ఉన్న లెదర్ సొసైటీ ఆస్తులను కాపాడదామని, నిజమైన షేర్ హెూల్డర్స్‌కు న్యాయం జరిగేంత వరకు తన సహాయ సహకారాలు ఉంటాయని నిజమైన షేర్ హెూల్డర్స్‌ను పక్కనబెట్టి తప్పుడు పత్రాలు సృష్టించి అబద్ధపు షేర్ హెూల్డర్స్‌ను, ఈ సొసైటీ ద్వారా లబ్ధి పొందిన మొత్తాన్ని రికవరీ చేసి లెదర్ సొసైటీని కాపాడుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేష్, నల్లన, ఎం.స్వామి దాసు, తిమ్మాపురం ఉరుకుందు, ఎంపిటిసి రాజు, ఇస్సాకు, శాంతిరాజు, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుని రేసులో పలువురు నేతలు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : డీసీసీ అధ్యక్షుని ఎన్నిక రేసులో పెద్దఎత్తున ఆశావహులు ఏఐసీసీకి తన అభ్యర్థన చేసుకుంటూ దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 28 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తుంది. డీసీసీ అధ్యక్షునిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణను పార్టీ నుండి సస్పెండ్ చేసిన తరువాత డీసీసీ పీఠం ఖాళీ ఏర్పడింది. డీసీసీ ఎంపిక కోసం ఏఐసీసీ ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ ఏర్పడింది. ఈ కమిటీలో ఏఐసీసీ అభ్యడు యోగేష్ జీ, సాకే శంకర్, ఎస్ నాగరాజులు ఉన్నారు. వీరి ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించి డీసీసీ అధ్యక్షుని ఎన్నికకు దరఖాస్తులు చేసుకోవాలని కోరడం జరిగింది. ఇప్పటికే డీసీసీ పీఠం కోసం మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌బాబు, బాబూరావు, బతుకన్న, బజారన్న, షేక్ జిలాని, క్రాంతినాయుడు, మహేంద్రనాయుడు, పెద్దపాడు దామోదరం రాదాకృష్ణ, మల్లికార్జున యాదవ్‌తో పాటు సుమారు 28 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర విభజన జరగక ముందు కర్నూలు జిల్లా డీసీసీ అధ్యక్ష పీఠంపై ఎందరో మహామహులు ఆశీనులయ్యారు. రాష్ట్ర విభజన తరువాత కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలో పూర్తిగా తన ఉనికి కోల్పోవడంతో ఆపార్టీ అగ్రనేతలు అంతా వైసీపీ, బీజేపీ, టీడీపీలో చేరిపోవడంతో కాంగ్రెస్ పార్టీ తన పూర్వటి వైభవం కోల్పోయింది. జిల్లాలలో కాంగ్రెస్ పార్టీకి కోట్ల కుటుంబం దూరం కావడంతో పెద్దదిక్కులేకుండా పోయింది. దీంతో కాంగ్రెస్‌పార్టీని నడిపించే సీనియర్ నేతలు కరువైనారు. దీంతో డీసీసీ అధ్యక్షుని ఎంపిక ఏఐసీసీ నేతలు దృష్టిసారించారు. దరఖాస్తులు చేసుకున్న నేతలు ఏఐసీసీ, పీసీసీలో ఉన్న గాడ్‌ఫాదర్‌ల ప్రసన్నం కోసం ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు జరుగుతున్న ప్రచారంలో భాగంగా దామోదరం రాధాకృష్ణకు డీసీసీ అద్యక్షపీఠం దక్కవచ్చున్న ప్రచారం జరుగుతుంది. మరో 10 రోజుల్లో డీసీసీ అధ్యక్ష ఎంపికతోపాటు జిల్లా కమిటీ, నగర కమిటీ ఎంపిక చేయనున్నారు.

నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : అన్న క్యాంటీన్ ద్వారా నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లాకలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని అన్న క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా కలెక్టర్ క్యాంటీన్‌లో అందిస్తున్న భోజన నాణ్యత, వంటశాల పరిశుభ్రత, పాత్రల శుభ్రత, భోజనం చేసే ప్రాంతం, కూర్చునే సౌకర్యాలు, టోకెన్ వ్యవస్థ, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం క్యాంటీన్ సిబ్బంది, భోజనం చేస్తున్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడి, భోజనం ఎలా ఉంది అని వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భోజనం చేస్తున్న వారిలో ఒక వ్యక్తి మాట్లాడుతూ తమ బంధువు మూడు రోజుల క్రితం ఆస్పత్రిలో చేరారు. అన్న క్యాంటీన్‌లోనే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనం చేస్తున్నాము. తక్కువ ధరకు మంచి నాణ్యతతో భోజనం లభిస్తోంది. బయట కంటే ఇక్కడి భోజనం చాలా బాగుందని తెలిపారు.

విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర కర్నూలు - వైద్యశాల: రెండో సౌత్ జోన్ సిలంబం చాంపియన్ షిప్-2025లో కర్నూలుకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈపోటీలు గుంటూరులో ఈనెల 6,7 తేదీల్లో నిర్వహించారు. ఈపోటీల్లో కర్నూలుకు చెందిన 25 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, 22 మంది సిల్వర్ మెడల్స్ సాధించారు. వీరిని గాయత్రీ ఎస్టేట్‌లోని గురుదత్త పాలీక్లినిక్ అధినేత డాక్టర్ బి.శంకర్ శర్మ అభినందించారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు క్రీడా రాజధానిగా పేరుగాంచాలని ఇక్కడి నుంచే ఇంటర్నేషనల్ క్రీడాకారులు తయారు కావాలని కోరారు. సిలంబం క్రీడా విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సిలంబంను మొదట కర్రసాము అనేపేరుతో తమిళనాడు రాష్ట్రంలో ప్రారంభమైందన్నారు. సిలంబం శిక్షకుడు రాఘవేంద్ర అనారోగ్యంతో మరణించడం భాదగా ఉందని ఆయన కుమారుడు మహావీర్ తండ్రి ఆశయాలను కొనసాగించడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో మహావీర్‌ను డాక్టర్ శంకర్ శర్మ సన్మానించారు.

త్వరలో బీటీ రోడ్డు నిర్మిస్తాం : పంచాయతీ రాజ్ డీఈ

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: గుంతలతో అద్వాన స్థితిలో ఉన్న రోడ్డును తొలగించి, త్వరలో బీటీ రోడ్డు వేస్తామని పంచాయతీరాజ్ డీఈ శేషయ్య అన్నారు. గురువారం కటారుకొండ పాత రోడ్డును ఆయన పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా రోడ్డు కొలతలు తీసుకొని ఎక్కడ బ్రిడ్జిలు కట్టాలనే విషయాన్ని చూశారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు చోర్వతో రోడ్డు పనుల కొరకు రూ.8.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి అన్నారు. టెండర్ అనంతరం త్వరలోనే మల్యాల రైల్వే స్టేషన్ నుండి తెగదొడ్డి క్రాస్ రోడ్డు వరకు పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు గత నెలలో తోగర్చేడు, తాళ్ల గోకులపాడు గ్రామాలకు రూ.2.50 కోట్లలతో బీటీ రోడ్డు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ జాకీర్ హుస్సేన్, టిడిపి సీనియర్ నాయకులు మర్రి శ్రీరాములు, గ్రామ సర్పంచ్ నక్కి లెనిన్ బాబు, అలంకొండ సర్పంచ్ షేక్ షహనా, టిడిపి యూత్ అధ్యక్షులు రఫీ సాహెబ్, మోహన్ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల రక్షణకై ఉద్యమించండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : కార్మిక హక్కుల రక్షణకై ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప అన్నారు. ఎమ్మిగనూరు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశము స్థానిక ఓపెన్ థియేటర్ నందు ఎ.శివకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప, సిపిఐ పట్టణ కార్యదర్శి జి.రంగన్న, ఏఐటియుసి ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు యు.వీరేష్, కె.తిమ్మ గురుడు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.విజయేంద్ర డి.నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందాయని విమర్శించారు. దేశంలోని సంపన్నులకు కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని వచ్చి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను కాల రాస్తున్నారని, కార్మిక హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోట్లను రద్దు చేసేందుకు, మున్సిపల్ కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా జి.రంగన్న అధ్యక్షులుగా బి.ఎల్లప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జె.నబి రసూల్, ఉపాధ్యక్షులుగా ఎస్ వీరేష్, సల్మాన్, కె.ఖాజా, యోహన్ కార్యదర్శిగా ఎ.శివకృష్ణ, డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా కె.కుమార్, జాయింట్ సెక్రెటరీలుగా కె.చిన్న రంగడు, బి.చిన్న ఈరన్న, జి.విక్రం, ఎ.రామకృష్ణ, ట్రెజరర్‌గా ఇ.భీమన్న గౌడును 31 మంది కార్మికులను కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం : టీడీపీ

విశాలాంధ్ర - నందవరం : రైతుల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దావీదులు అన్నారు. గురువారం హాళహర్వి గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన గోకులం షెడ్ల నిర్మాణానికి గ్రామ టిడిపి అధ్యక్షులు ఎర్రన్న అధ్యక్షతన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు రైతుల సౌకర్యం కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ఉపాధి హామీ జేఈ శ్రీనివాసులు, టిడిపి నాయకులు ప్రభుదాసు, నాగరాజు, దాసు, టెక్నికల్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

ఎల్లెల్సీలో దూకి ఆత్మహత్యాయత్నం చేసిన వృద్ధురాలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామానికి తెలుగు లక్ష్మి అనే వృద్ధురాలు గురువారం జీవితం మీద విరక్తి చెంది గ్రామ శివారుల్లోని ఎల్లెల్సీలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడారు. ఎల్లెల్సీలో దూకి నీళ్లలో కొట్టుకుపోతుండగా అక్కడే ఉన్న చిన్నకడబూరు గ్రామానికి చెందిన దశరథ రామిరెడ్డి, కలుగొట్ల భీమ్ రెడ్డి తెలుగు లక్ష్మిని ఎల్లెల్సీ నుంచి బయటకు తీసి ప్రాణాలను కాపాడి పోలీసులకు సమాచారం అందించారు. వృద్ధురాలు తెలుగు లక్ష్మిని పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లారు. ఎస్సై నిరంజన్ రెడ్డి బాదితురాలి కొడుకు, కోడలును పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి వృద్ధరాలును అప్పగించారు.

ఆస్పరిలో రైతుల రోడ్డు దిగ్బంధనం విజయవంతం

విశాలాంధ్ర - ఆస్పరి : రైతు సమస్యల పరిష్కారానికి ఈ నెల 10న సీపీఐ ఆధ్వర్యంలో ఆస్పరి చౌరస్తా వద్ద నిర్వహించిన రోడ్డు దిగ్బంధన ఉద్యమం విజయవంతంగా ముగిసిందని, ఈ ఉద్యమానికి సంపూర్ణ సహకారం అందించిన కార్యకర్తల నుండి శ్రేయోభిలాషుల వరకు అందరికీ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి తెలిపారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు దిగ్బంధ నిరసన విజయవంతం కావడానికి సహకరించిన పార్టీ నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, స్థానిక ప్రజలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సిపిఐ మండల సమితి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు ఆంజనేయ, హమాలి సంఘం నాయకులు హనుమంతు, రంగన్న, పాండు, గోపాల్, శేఖర్, రామయ్య, వీరశేఖర్, వీరేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా రూ.20 వేల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కేవలం 5వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు షేక్, ఇస్మాయిల్, దస్తగిరి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి షేక్షావలి, అల్లాబకాష్, హనుమంతు, ఆంజనేయ, ఎల్లప్ప, సూరిబాబు పాల్గొన్నారు.

సీపీఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: సీపీఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యు.కారుమంచి పిలుపునిచ్చారు. గురువారం పందికోన సిపిఐ శాఖ సమావేశం శాఖా కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ఉద్యమాలు చేపట్టేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఈనెల 20 నుండి 26వ తేదీ వరకు మండలంలోని అన్ని శాఖలలో సిపిఐ శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే శత వార్షికోత్సవాల ముగింపు సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.కారన్న, మండల సహాయ కార్యదర్శులు పెద్ద ఈరన్న, జోహార పురం కాశి, గిడ్డయ్య గౌడ్, గ్రామ నాయకులు నంసింహులు, పెద్దముని, ఓబులేసు, చిన్న కౌలుట్ల, హనుమయ్య, చిన్న ముని, పెద్దయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - ఆదోని రూరల్: జిల్లా ఎస్టియు నూతన కార్యవర్గంలో ఎస్టియు ఆదోని పట్టణ ఉపాధ్యాయులకు చోటు దక్కింది. జిల్లా ఎస్టియు అదనపు ప్రధాన కార్యదర్శిగా వి.రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శిగా ఎస్.లోక్యానాయక్‌లను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరి ఎన్నిక పట్ల ఎస్టియు ఆదోని పట్టణ సమితి అధ్యక్ష కార్యదర్శులు భీమరాజు, గంగానాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు, లోక్యనాయక్ మీడియాతో మాట్లాడుతూ ఎస్టీ జిల్లా సమితి మాపై ఎంతో నమ్మకాన్ని ఉంచి ఉన్నతమైన పదవులు ఇచ్చి ప్రోత్సహించడం మరింత బాధ్యతను ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ శాంతియుతమైన ఉద్యమాల ద్వారా సాధించుకునేందుకు కృషి చేస్తామన్నారు.

సమగ్ర పురుగుల నిర్వహణ, పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర - సి.బెళగల్: మిరప పంటలో సమగ్ర పురుగుల నిర్వహణ పీఎం పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని కొండాపురం గ్రామం, చింతమాను పల్లె గ్రామాలలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మిరప పంటలో సమగ్ర పురుగుల నిర్వహణ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం రైతులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ విశ్వ విద్యాలయానికి చెందిన ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఠాగూర్ నాయక్ మరియు ఉద్యాన అధికారి మదన్మోహన్‌లు పాల్గొని, ఎండుమిరప పంటను దెబ్బతీసే ముఖ్య పురుగులు, వ్యాధులు, వాటి నివారణకు అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, జీవ నియంత్రణ విధానాలు, రైతులకు అనువైన తాజా సాంకేతి కతలను వారు వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, రైతుసేవ కేంద్రం సిబ్బంది విజయలక్ష్మి, శాలిని, ఆసిఫ్, హనీఫ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పండిచిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, రైతాంగాన్ని ఆదుకోకపోతే రైతులే కూటమి ప్రభుత్వానికి పాడి కడతారనీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు మద్దిలేటి నాయుడు, కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.రంగన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు మద్దిలేటి నాయుడు మాట్లాడుతూ కొనుగోలు నిబంధనలు సడలించి ధాన్యం, మొక్కజొన్న, పత్తి తదితర పంటలను మద్దతు ధరలకే కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రంఇవ్వడంజరిగింది. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి శివ రామాంజిని, రైతు సంఘం మాలిక్, నరసన్న, లింగన్న, సుధాకర్, సత్యనారాయణ నరసన్న ఓబులన్న, షాకీర్, మజీద్, ఇలియాజ్, తదితరులు, పాల్గొన్నారు.

అటల్ టింకరింగ్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

విశాలాంధ్ర - కల్లూరు : నగరంలోని బీ-క్యాంప్‌లోని ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ లాబ్ స్థాపన కోసం అందించిన ప్రతిపాదనను ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్, కడప ఆమోదించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్ మాట్లాడుతూ అటల్ టింకరింగ్ లాబ్ సెంటర్ ద్వారా విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాలు, సైన్స్, టెక్నాలజీ పట్ల ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. 21వ శతాబ్దపు నైపుణ్యాల అభ్యాసానికి ఏటిఎల్ ఒక గొప్ప వేదికగా ఉపయోగపడుతుందన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

బాండ్ పోయినది

కొల్లి ఠాగూర్ తండ్రి కె. తిమ్మప్ప అను నేను కనకవీడుపేట గ్రామం, నందవరం మండలం, కర్నూలు జిల్లాకు చెందిన వాడను. నేను భాగ్యలక్ష్మి కోల్డ్ స్టోరేజ్, చల్లేకేరే, చిత్రదుర్గ జిల్లా నందు మిరపకాయల బ్యాగులు 107 భద్రపరిచాను. అందులో 62 బ్యాగులు అమ్మగా, 45 బ్యాగులు ఆ స్టోరేజ్‌లోనే ఉన్నవి. అందుకు సంబంధించిన బాండ్ నెం.442 కనిపించడం లేదు. చాలాచోట్ల వెతికినా కూడా కనిపించలేదు. లాట్ నెం. టి.ఆర్.23, యన్.కె.22. బాండ్ రిలీజ్ తేది: 16.03.2024. ఎవ్వరికైనా కనిపించినయెడల 9014968088కు సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు
కొల్లి ఠాగూర్

డాక్యుమెంట్లు పోయినవి

షేక్ ఖాజా హుస్సేన్ తండ్రి షేక్ బందేనవాజ్, ఇం. నెం. 3-64 బస్తిపాడు గ్రామం, కల్లూరు మండలం కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్. మాకు సంబంధించిన ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్స్ పత్రాలు 06.12.2025వ తేదీన అనగా శనివారం కర్నూలు సమీపంలో ఉన్న కె.వి. సుబ్బారెడ్డి కాలేజీ దగ్గర బస్సు కోసం వేచి ఉన్నాను. బస్సు రాగానే హడావుడిగా బస్సు ఎక్కి వెళ్లిపోయాను. కొద్దిసేపటి తరువాత చూసేసరికి నా యొక్క బ్యాగు మరచిపోయాను. మరలా తిరిగి వచ్చి బ్యాగును చూసినా కనిపించలేదు. నా బ్యాగులో నా ఇంటికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబర్ 8085/2018, 13554/2018 పోయినవి. ఎవరికైనా దొరికినచో 8498812944కు ఫోన్‌చేసి, సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

ఇట్లు
షేక్ ఖాజా హుస్సేన్

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 12, డిసెంబరు 2025

ఖాళీ స్థలాలను స్వచ్ఛందంగా శుభ్రం చేసుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకునేందుకు సన్నద్ధం అవుతున్న కర్నూలు నగరాన్ని ముందుకు క్లీన్ అండ్ గ్రీన్ సిటీ తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతో ఉందని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. గురువారం ఆయన నగరపాలక కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలాలను 14వ తేదీ నాటికి తప్ప నిసరిగా యజమానులు స్వచ్ఛందంగా శుభ్రం చేసుకో వాలని, లేనిపక్షంలో తామే శుభ్రం చేయించి జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. 325 ఖాళీ స్థలాలను గుర్తించి 182 యజమానులకు పలుమార్లు నోటీసులు జారీ చేశామని, యజమానులు ఆచూకీ లభించక పోవడంతో 143 మందికి నోటీసులు అందలేదన్నారు. 23 మంది జంతు యజమానులు, 31 పందుల పెంపకపుదారులను గుర్తించామని, వారంలోపు వారు పశువులను, జంతువులను నగర శివార్లలోని తరలించకపోతే తాము ఆధీనంలోకి తీసుకుంటామని చెప్పారు. ఇకపై జంతువులు రహదారులపై సంచరిస్తే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రార్థన మందిరాలు వంటి జనసమ్మర్ధ సంస్థలు వీధి కుక్కలు లోపలికి రాకుండా వెంటనే ప్రహరీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్స్ మిగిలిన ఆహారాన్ని రహదారులపై పడేయడం వల్ల వీధి కుక్కల బెడద పెరుగుతోందని, ఇకపై అటువంటి చర్యలు జరిగితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. చలానును క్యూ ఆర్ కోడ్ ద్వారా చెల్లించే సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వడేస్తే జరిమానా, చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : గ్రామాల అభివృద్ధి, సంక్షేమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగులపాడు, బాపులదొడ్డి గ్రామాల్లో సచివాలయాల నూతన భవన నిర్మాణాలకు టిడిపి మంత్రాలయం ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, బిజెపి ఇంచార్జీ విష్ణు వర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు మల్లికార్జున, సీనియర్ నాయకులు బసలదొడ్డి ఈరన్న భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పండితులు వేద మంత్రాలు పఠిస్తుండగా కొబ్బరికాయ కొట్టి నిర్మాణానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం ఇతర గ్రామాలకు వెళ్లకుండా ఉండేందుకు సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒక్కో సచివాలయం నిర్మాణానికి 32 లక్షలు మంజూరు అయినట్లు తెలిపారు. మండలానికి దాదాపు 7 ఆరోగ్య ఉప కేంద్రాలు మంజూరు అయ్యాయని, త్వరలోనే వాటి నిర్మాణానికి కూడా భూమి పూజ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మిగనూరు - కంబలదిన్నె, పెద్దకడబూరు - బైచిగేరి అడ్డ రోడ్డు వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు, యువనాయకులు రాజారెడ్డి, ఎంపీడీఓ ప్రభావతి దేవి, డిప్యూటీ ఎంపీడీఓ జయరాముడు, పంచాయతీ రాజ్ శాఖ డీఈ రంగస్వామి, ఏఈ మల్లయ్య, ఏపీడి పక్కీరప్ప, ఏపీఓ చంద్రశేఖర్, సర్పంచులు చంద్రకళ, చిన్న మహదేవ, సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయులు, కందనాతి నరసప్ప, యూనిట్ ఇంచార్జీలు మురళీ కృష్ణ, తలారి అంజి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మొత్రు రామాంజనేయులు, కార్యదర్శి పూజారి ఈరన్న, మునెప్ప, సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, నాయకులు హనుమంతరెడ్డి, వీరేష్ గౌడ్, రాఘవేంద్ర స్వామి, సొంటెన్న, బీపి ఈరన్న, నర్సిరెడ్డి, రాజశేఖర్, యంకప్ప, శాంతప్ప, నరసింహులు, సత్యన్న అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

శానిటేషన్ సిబ్బందికి దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం శానిటేషన్ సిబ్బందికి దుస్తులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, కమిషనర్ శేషన్న, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు చంద్రశేఖర్, కలాం బాష, శానిటేషన్ సూపర్వైజర్ మురళి, సానిటరీ ఇన్స్పెక్టర్లు లక్ష్మీ నారాయణ, శివప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం సానిటేషన్ సిబ్బందికి ఈరోజు నూతన దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి రోజు నంద్యాల పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో వీరి పాత్ర కీలకమని, కౌన్సిల్లో ఆమోదించిన వెంటనే వీరికి ఈరోజు దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. శానిటేషన్ సిబ్బందితో పాటు ఫోర్త్ క్లాస్ సిబ్బందికి నూనె, తదితర వస్తువులను త్వరలో పంపిణీ చేస్తామని కమిషనర్ తెలిపారు.

ప్రతి శుక్రవారం డయల్ యువర్ డీఎంహెచ్‌వో

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: జిల్లాలోని డయల్ యువర్ డిఎంహెచ్వో ప్రోగ్రామ్‌ను ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 1 గంట నుండి 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు డిఎంహెచ్వో ఎల్ భాస్కర్ తెలిపారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు ప్రజలకు అందని వారు ఈ నంబరుకు 9849902409 ఫోన్ చేసి వారి సమస్యలను జిల్లా, వైద్య ఆరోగ్య శాఖాదికారికి తెలిపారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు అందురు ప్రజలకు అందుబాటులో ఉండి సానుకూల బావనతో ప్రజలకు వైద్యసేవలు అందించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అన్నారు.

వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వాల్మీకి, బోయ కమ్యూనిటీని కేంద్ర ఎస్టీ జాబితాలో చేర్చాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో భాగంగా జీరో అవర్‌లో ఆయన మాట్లాడారు. వాల్మీకి, బోయ కమ్యూనిటీ వారు అనేక దశాబ్దాలుగా సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడినప్పటికీ, కేంద్ర షెడ్యూల్డ్ తెగల ఎస్టీ జాబితా వెలుపలనే ఉన్నారని, కొన్ని ప్రాంతాలలో ఎస్సీ, మరికొన్నింటిలో ఓబీసీ, పరిమిత సంఖ్యలో ఏజెన్సీ ప్రాంతాలలో మాత్రమే వర్గీకరించబడితున్నారని, దీంతో ఏకరీతి గుర్తింపు లేకపోవడం వల్ల సమాజం గౌరవప్రదమైన ఉనికిని ఈ కమ్యూనిటీ కోల్పోయిందన్నారు. 1961లోనే భారతదేశ డిప్యూటీ రిజిస్ట్రార్ జనరల్ వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేశారని, 2017లో సత్యపాల్ కమిటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌తో సహా నిపుణుల కమిటీల నివేదికల ఆధారంగా, ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసన మండలి ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించి, వాల్మీకి, బోయ సమాజాన్ని కేంద్ర ఎస్టీ జాబితాలో చేర్చాలని భారత ప్రభుత్వాన్ని కోరాయన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమం జిల్లాలో వందశాతం వ్యాక్సినేషన్ చేయించాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: గురువారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఓల్డ్ సిఎల్జి బ్లాక్‌లో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్లకు, ఇతర వైద్య సిబ్బందికి పల్స్ పోలియో సెన్సిటైజేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 21 వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలో 5 ఏళ్ల లోపు వయస్సు ఉన్న 3 లక్షల 52 వేల 164 మంది పిల్లలందరికి పల్స్ పోలియో వ్యాక్సిన్ వేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు ఫార్మసీ సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరం అనుకుంటే తప్ప ఏవైనా వైద్య పరీక్షలకు బయటికి రాయకూడదని, డెలివరీ అయిన తర్వాత వైద్య సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నారా, పారిశుధ్య పనులు గూర్చి తదితర అంశాలపై ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతోందన్నారు. ఈ అంశాల్లో ప్రజలు కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, ప్రజలు సంతృప్తి చెందేలా పిహెచ్సి, యుపిహెచ్సి లలో వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి సింధు సుబ్రమణ్యం, మెడికల్ ఆఫీసర్‌లు, సూపర్వైజర్ లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి: డీఐజీ

విశాలాంధ్ర - చిప్పగిరి : కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కుమార్ గురువారం ఆలూరు పట్టణంలో పర్యటించారు. ఆలూరు టీడిపి ఇన్చార్జ్ వైకుంతం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంతం శివప్రసాద్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆలూరు గెస్ట్ హౌస్‌కు వచ్చారు. ముందుగా ఆదోని పట్టణంలోని నూతన పెట్రోల్ బంక్‌ను డిఐజి కోయ ప్రవీణ్ కుమార్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆలూరుకు వచ్చారు. దీంతో చిప్పగిరి మండలం నుండి ఆలూరు బ్రాంచ్ కెనాల్ సాగునీటి సంఘం అధ్యక్షులు నగరడోన కిష్టప్ప, బెల్డోన సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండా రామాంజనేయులు, కుందనగుర్తి సర్పంచ్ కొండా పురుషోత్తం, సీనియర్ నాయకులు రామదుర్గం తిమ్మయ్య, రామదుర్గం నీటి సంఘం అధ్యక్షులు బెల్లంకొండ రామచంద్ర, సోమశేఖర్ నాయుడు, బెల్డోన మాజీ నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, సంఘాల చంద్ర, రంగనాథ్ తదితరులు డిఐజి కోయ ప్రవీణ్ కుమార్‌ను కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈటీఎఫ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: మహానంది ప్రాంతానికి చెందిన ఎరుకల నాసారి కృష్ణవేణి కుటుంబానికి చెందిన ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైన ఘటనపై ఏకలవ్య ట్రైబ్స్ ఫెడరేషన్ నేతలు స్పందించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తూ, తక్షణ సహాయం అందించేందుకు ఈటీఎఫ్ తరపున ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఈటీఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ నల్లబోతుల కొండయ్య, ఈటీఎఫ్ స్టేట్ మహిళా సెక్రటరీ ఏకలవ్య ప్రగతి ఐక్యవేదిక గ్రూప్ వ్యవస్థాపకురాలు నల్లగొండ్ల శైలజ, విద్యార్థి సంఘం జేఏసీ నాయకుడు రమేష్ బాధిత కుటుంబాన్ని కలిసి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. కుటుంబానికి అవసరమైన ప్రథమ సహాయం అందించడంతో పాటు వారికీ వారి పిల్లలకు, ఇంటికి అవసరమైన బియ్యం బస్తాలు, దుస్తులు, దుప్పట్లు, ముడిసరుకులు మా ఈటీఎఫ్ తక్షణ సహాయం అందిచడం జరిగింది. తహసీల్దార్, కలెక్టర్, ప్రజా ప్రతినిధులను ప్రభుత్వం తరపున సకాలంలో ఆర్థిక సహాయం, గృహ నిర్మాణం వంటి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరనున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు, సంఘాలు ఈటీఎఫ్ నేతలు చేసిన ఈ సహాయ కార్యక్రమాన్ని అభినందించారు.

వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: నంద్యాల పట్టణం ఆర్కే ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ కుమారుడు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మోమిన్ ముస్తఫా వివాహ మహోత్సవంలో శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితో పాటు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏపీ ఆప్కాప్ చైర్మన్‌గా బీఎస్ నవీన్ కుమార్ ఎన్నికపై హర్షం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ఆంధ్రప్రదేశ్ ఆప్కాప్ చైర్మన్‌గా కర్నూలుకు చెందిన బీఎస్ నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. దీంతో మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ఆప్కాప్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద వీరేష్ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఆప్కాప్ చైర్మన్‌గా బీఎస్ నవీన్ కుమార్ ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ఆప్కాప్ గ్రామ కమిటీ మాజీ సభ్యులు బాపురం హనుమంతు, మాధవ్, చిన్న వీరేష్, కాడం మల్లయ్య, రమేష్ లను ఆప్కాప్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద వీరేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్ద మాట్లాడుతూ ఏపీ ఆప్కాప్ చైర్మన్‌గా బీఎస్ నవీన్ కుమార్ ఎన్నిక కావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈరన్న, రాజు, విరుపాక్షి, వెంకటేష్, వాసు, పెద్ద ఉసేని తదితరులు పాల్గొన్నారు.

ఏవియేషన్‌లో మహిళలకు అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర - కల్లూరు: పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ఏవియేషన్లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని ఎయిర్ డ్రైవ్ డైరెక్టర్ సుస్మిత అన్నారు. సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాల హాస్టల్ విద్యార్థులకు విమానాల గురించి తెలుసుకునేందుకు డిప్యూటీ వార్డెన్ డాక్టర్ పామీద బేగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును గురువారం క్లస్టర్ యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన ఎయిర్ హోస్టెస్ సుస్మిత మాట్లాడుతూ 2019లో భారత దేశంలో 12 శాతం మంది పైలెట్లు మహిళలు ఉన్నారని తెలిపారు. 2020లో భారత దేశంలో 15 శాతం మంది హెయిర్ హోస్టెస్ మహిళలు ఉన్నారని, విమానయాన రంగంలో కోర్సుల గురించి తెలుపుతూ పైలట్ ట్రైనింగ్ కోర్సు ఎయిర్ హోస్టెస్ ట్రైనింగ్ కోర్స్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ ట్రైనింగ్ కోర్సు ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ కోర్సు ఎయిర్పోర్ట్ మేనేజ్మెంట్ కోర్స్‌ల గురించి అదేవిధంగా ఏ దేశంలో ఉద్యోగ అవకాశాలు ఎయిర్ పోస్టర్స్ ఫ్లైట్ అటెండెంట్ పైలట్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ ఎయిర్పోర్ట్ మేనేజర్ ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్ తదితర ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ కళాశాల తెలుగు శాఖ తెలుగు శాఖ అధ్యాపకురాలు డాక్టర్ ఫామీద మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో విమానయాన రంగంలో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని విమానయాన రంగంలో మహిళలకు శిక్షణ కార్యక్రమాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిల హాస్టల్ కమిటీ సభ్యులు ఎం.పార్వతి, అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నారాయణస్వామి నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం సందర్శించిన సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు రమణయ్య, ప్రధాన కార్యదర్శి రామలింగం నారాయణ స్వామిని శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రకటించారని, వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి కొనసాగిస్తుందన్నారు. డాక్టర్ రవికృష్ణ, రమణయ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు కలిపి దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం కర్నూలులో కొనసాగుతుందని, నంద్యాల జిల్లాకు దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం ఏర్పాటు చేసి అధికారులను నియమించినట్లయితే జిల్లాలోని దివ్యాంగులకు అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి అవకాశం మెరుగవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రామలింగం, కార్యవర్గసభ్యుడు రంగస్వామి, కార్యాలయ కార్యదర్శి మధు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

విశాలాంధ్ర - కల్లూరు : అశోక మహిళా ఇంజినీరింగ్ కాలేజీలో టెక్ నాలుగు ఆల్ ఫేజ్ రెండు కార్యక్రమ ప్రారంభం అశోక ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజ్ (ఏ), కర్నూలులో కాగ్నిజంట్ ఫౌండేషన్ ఐసిటి అకాడమీ సహకారంతో ప్రారంభమైన 'టెక్ నాలుగు ఆల్, ఫేజ్ రెండు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ పై పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్య శిక్షణను విద్యార్థులకు అందిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ, ఈ శిక్షణ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను మరింతగా పెంపొందించి, సైబర్ సెక్యూరిటీ రంగంలో మంచి ఉపాధి అవకాశాలను అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. విలువైన కార్యక్రమాన్ని కాలేజీకి తీసుకువచ్చిన కాగ్నిజంట్ ఫౌండేషన్ మరియు ఐసిటి అకాడమీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐసిటి అకాడమీ రీజినల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ట్రైనర్ విజయ సైబర్ సెక్యూరిటీ శిక్షణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎ శివకుమార్, ప్లేస్‌మెంట్ విభాగాధిపతి డాక్టర్ సోమ్యశ్రీ, విభాగాధిపతులు, పాల్గొని విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సిద్ధంగా ఉండే మహిళా సాంకేతిక నిపుణులను తయారు చేయడంలో తమ కాలేజ్ ముందంజలో ఉందని కాలేజ్ యాజమాన్యం వెల్లడించింది.

న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : తాళ్లపల్లి కుటుంబ సభ్యులకు జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్ కార్యా లయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ రాజకుమారి మున్సిపల్ కమిషనర్, అర్బన్ తహసీల్దార్, కుడా అధికారి, సబ్ రిజిస్ట్రర్లతో కూడిన ఫోర్ మెన్ కమిటీని ఏర్పాటు చేశారు. అధికారులు నియమించిన కమిటీకి తాళ్లపల్లె వీరయ్య కుటుంబీకులు భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, విజయలక్ష్మి , స్వర్ణలత, శశికళ, అనుష, ఉషారాణి, సుభాషినిలు కమిటీ ఎదుట హాజరయ్యారు. తాళ్లపల్లి కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలు అండగా ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తెలిపారు. నంద్యాల మున్సిపల్ కార్యాలయం వద్ద తాళ్లపల్లి వీరయ్య కుటుంబం కమిటీతో జరిగిన నిర్ణయాలను చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా సమితి సభ్యుడు మురళీధర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, పట్టణ సహాయ కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, ధనంజయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎరిసామి, ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ బిల్డర్ పబ్బతి వేణు బాల్కొండ హాల్ వద్ద జరుగుతున్న నిర్మాణంలో ఫోర్జరీ సంతకాలతో తాళ్లపల్లె వీరయ్యకు చెందిన ఆస్తులను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని వీరయ్య కుటుంబానికి అన్యాయం చేయడంతో పాటు ఆ స్థలంలో ఐదంతస్తుల భవనం నిర్మించి ప్రజలను మోసగిస్తున్నాడనే ఆధారాలను ప్రభుత్వ యంత్రాంగానికి చూపించడం జరిగిందని, స్పందించిన జిల్లా కలెక్టర్ ఫోర్ మెన్ కమిటీని ఏర్పాటు చేసి తాళ్లపల్లి వీరయ్య కుటుంబీ కులతో విచారణ చేయడం జరిగిందని, ఇప్పటికైనా అధికారులు తాళ్లపల్లి వీరయ్య కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని రంగనాయుడు కోరారు.

జిల్లా కోసం ఆలూరులో జేఏసీ నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర -ఆలూరు: మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో గురువారం జేఏసీ ఆధ్వర్యంలో టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు భూపేష్, కత్తి రామాంజనేయులు మాట్లాడుతూ, ఆదోని జిల్లాగా ఈ కూటమి ప్రభుత్వం ప్రకటించేంతవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. శుక్రవారం నుంచి రిలే నిరాహార దీక్ష ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రకటించ్చేంతవరకు ఈ దీక్షను వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కరు, రామ్ భీం నాయుడు, కురువల్లి శివన్న, వరుణ్, నగరడోణ కిష్టప్ప, అశోక్ యాదవ్ తదితర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పత్తికొండ: సీపీఐ శతవార్షికోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యు.కారుమంచి పిలుపునిచ్చారు. గురువారం పందికోన సిపిఐ శాఖ సమావేశం శాఖా కార్యదర్శి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ఉద్యమాలు చేపట్టేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఈనెల 20 నుండి 26వ తేదీ వరకు మండలంలోని అన్ని శాఖలలో సిపిఐ శత వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే శత వార్షికోత్సవాల ముగింపు సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.కారన్న, మండల సహాయ కార్యదర్శులు పెద్ద ఈరన్న, జోహార పురం కాశి, గిడ్డయ్య గౌడ్, గ్రామ నాయకులు నంసింహులు, పెద్దముని, ఓబులేసు, చిన్న కౌలుట్ల, హనుమయ్య, చిన్న ముని, పెద్దయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - ఆదోని రూరల్: జిల్లా ఎస్టియు నూతన కార్యవర్గంలో ఎస్టియు ఆదోని పట్టణ ఉపాధ్యాయులకు చోటు దక్కింది. జిల్లా ఎస్టియు అదనపు ప్రధాన కార్యదర్శిగా వి.రమేష్ నాయుడు, జిల్లా కార్యదర్శిగా ఎస్.లోక్యానాయక్‌లను జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరి ఎన్నిక పట్ల ఎస్టియు ఆదోని పట్టణ సమితి అధ్యక్ష కార్యదర్శులు భీమరాజు, గంగానాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రమేష్ నాయుడు, లోక్యనాయక్ మీడియాతో మాట్లాడుతూ ఎస్టీ జిల్లా సమితి మాపై ఎంతో నమ్మకాన్ని ఉంచి ఉన్నతమైన పదవులు ఇచ్చి ప్రోత్సహించడం మరింత బాధ్యతను ఇవ్వడం జరిగిందన్నారు.

సమగ్ర పురుగుల నిర్వహణ, పద్ధతులపై శిక్షణ

విశాలాంధ్ర - సి.బెళగల్: మిరప పంటలో సమగ్ర పురుగుల నిర్వహణ పీఎం పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండల పరిధిలోని కొండాపురం గ్రామం, చింతమాను పల్లె గ్రామాలలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మిరప పంటలో సమగ్ర పురుగుల నిర్వహణ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం రైతులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్సార్ విశ్వ విద్యాలయానికి చెందిన ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఠాగూర్ నాయక్ మరియు ఉద్యాన అధికారి మదన్మోహన్‌లు పాల్గొని, ఎండుమిరప పంటను దెబ్బతీసే ముఖ్య పురుగులు, వ్యాధులు, వాటి నివారణకు అనుసరించాల్సిన శాస్త్రీయ పద్ధతులు, జీవ నియంత్రణ విధానాలు వివరించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, రైతుసేవ కేంద్రం సిబ్బంది విజయ లక్ష్మి, శాలిని, ఆసిఫ్, హనీఫ్, వెంకటేష్ పాల్గొన్నారు.

అటల్ టింకరింగ్ లాబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు

విశాలాంధ్ర - కల్లూరు : నగరంలోని బీ-క్యాంప్‌లోని ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో అటల్ టింకరింగ్ లాబ్ స్థాపన కోసం అందించిన ప్రతిపాదనను ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్, కడప ఆమోదించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ నాగస్వామి నాయక్ మాట్లాడుతూ అటల్ టింకరింగ్ లాబ్ సెంటర్ ద్వారా విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాలు, సైన్స్, టెక్నాలజీ పట్ల ఆసక్తి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. 21వ శతాబ్దపు నైపుణ్యాల అభ్యాసానికి ఏటిఎల్ ఒక గొప్ప వేదికగా ఉపయోగపడుతుందన్నారు.